ననే నమ్మకం నాకుఉంది. నా మీద మీకు లేదూ ?" ఆమె చివరి ప్రశ్నకు ఆమె కంఠంలో దీనత్వం స్ఫురించింది.

నమ్మకం ! ఇదిలేకపోతే ఆమెను తను జేరదీసేవాడేకాదేమో ? వేణు నవ్వాడు.

"అదిలేకపోతే ఇంతవరకూ ఇద్దరమూ కలిసిమెలిసి ఉండేవాళ్లంకాదు—"

"ఆ నమ్మకాన్నే వృద్ధిపరుచుకోండి. ఇల్లా గడిచిపోయేకాలమే మనను ఇంతకన్న గాఢంగా బంధిస్తుంది..."

నిశ్చలంగా అతను క్షణకాంతుల్లో పశ్చిమాద్రిని ఎగబ్రాకుతూన్న చందమామలోకి చూడసాగాడు.

గట్టిగా గాలివదుల్తూ ఆమె అంది: నేను రాణించినా క్షీణించినా మీరేగా నాకు దిక్కు! ఈ అనాథకు ఇంకెవరున్నారు...?"

ఆమె గాయపడ్డదని నొచ్చుకొని ప్రసంగాన్ని మార్చుతూ వేణు, "లేదులే—సుభా ! నీకు నేనూ నాకు నువ్వూ— ఈ జీవితాంతం వరకూ—మనది ఏక ప్రాణి—అవునా ? అన్నాడు.

"ఊఁ" అని ఆమె అంతర్వాణి సన్నగా పలికింది.

## 2

సుభద్ర జ్వరం వేణులో చలనం కలిగించక పోలేదు. డాక్టర్ కృష్ణరావుమధ్యా తనమధ్యా ఆ చిన్ననాటి స్నేహం ఏ రహస్యమూ లేకుండా చేసింది.

"సుభను ఓకంట కాయాలి. రెండు మూడురోజులదాకా నేను ఊళ్లో ఉండను. ఆమె నా ప్రాణంసమానం ! ఇప్పుడు నాకామెను చూచే వ్యవధికూడా లేదు—"

నవ్వుతూ తలవూపిన స్నేహితుడి భుజాన్ని తట్టి—వేణు స్టేషన్ముఖంపట్టాడు.

ఆ రెండుదినాల జ్వరము మళ్లాచికానికి 'నాంది' అయింది. తన వ్యాధిని తెలుసుకొని సుభద్ర ఒణకక, తొణకక తనలో తనువికటంగా నవ్వుకొంది. ఆమె సేవకై ప్రత్యేకంగా నియమింపబడ్డ ఇద్దరు దాసీలూ తమలోపంలేదని చాటుతూనే ఉన్నారు.

డాక్టర్ వచ్చినప్పుడల్లా మెల్లిగా కన్ను తెరిచి, బాధగాచూస్తూ, 'వారొచ్చారా ?' అనేది.

" లే-దు "

ఆమెకు ఆ ప్రశ్నా, డాక్టర్కు ఈ జవాబూ కంఠోపాఠ మైపొయ్యాయ్ — ఈ ఐదురోజుల్లోనూ !

ఆమె ప్రియుడి సం ఆ తృతపడ జొచ్చింది; డాక్టర్కు ఆమె ఆరోగ్యాభివృద్ధిని గూర్చి ఆతృత అధికమైంది.

లున్నా వాటికిపైన తాబేటి డిప్పలున్నాయ్! ఇదంతా ఎందుకు? నేనుమాత్రం రాదల్చుకోలేదు—"

"వేణూ! ...పొరపడుతున్నావు! నీ ప్రాణానికి నా ప్రాణం అడ్డమెయ్యనూ? ఆమె కళ్లు కాయలుకాచేట్టు నీకోసం లేచి కూర్చొంది."

"ఏమన్నా అవనీ—నేను రాను—"

★

"ఇవ్వాళ ఏమన్నా నయంగావుందా!"

"లేదు: అంతకంతకు ప్రమాదావస్థలోకి లాగుతోంది. ఇది ప్రాణగండమనికూడా నాకు తోస్తుంది."

కళ్లుమూసుకొని వేణు, "ఆమె జీవించకూడదనే దేవుణ్ని ప్రార్థిస్తా—" అన్నాడు.

డాక్టర్ను ఆశ్చర్యమూ, అయోమయమూ కలిసి ఉక్కిరి బిక్కిరిచేసాయ్.

"ఏమన్నావ్?—ఆమె జీవించటం కూడా నీకు ఇష్టంలేదా? ఇదేనా నువ్వనవలసినమాట? డాక్టర్లకు కాదు హృదయాలు లేంది. నీలాటివాళ్లకు."

నవ్వి వేణు అన్నాడు: "ఆమె జీవించి ఏం ప్రయోజనం? ఎవర్ని సంతోషపెట్టగలదు? ఆమెను మృత్యువు ఆవరిస్తే చాలా అదృష్టవంతురాలౌతుంది—"

"నీ నిఘంటువులో సానుభూతిఅనేపదం కూడా లేదుకాబోలు! కాపు కాయంగానే నరికేసే అరటిచెట్టులాగు—ఆమెను చూస్తున్నావ్. ఆమె దీనావస్థచూస్తే నాకే జాలేస్తోంది, నువ్వొచ్చావని చెప్పా. ప్రాధేయపడ్డది. ప్రార్థించింది—నిన్నొక్కసారి రమ్మని. ఈ నాటితో ఆమె ఆయువుకూడా సరేనేమో! ఒక్కసారిరా—"

"ఇప్పుడొచ్చేందుకు వీల్లేదనిచెప్పు—"

## 3

మెల్లిగా కళ్లుతెరిచి, ఎండిన పెదవుల్ని నాలికతో తడిచేసుకుంటూ ఆమె అడిగింది: "రానన్నారా?"

డాక్టర్ చూచిన నేలచూపుల్లో ఆమెకు నిరాశాజ్యోతి స్ఫురించకపోలేదు. వేటకాని అంబుకు గురైన అమాయకపు లేడిలాగుచూస్తూ ఆమెఅంది: "వారితో చెప్పండి—నేనింక ఎక్కువకాలం బతకనని నా కెవరో చెప్తున్నారు. ఆయన్ను కడసారి చూడ్డామనివుంది. అంత భయమైతే— ఆ వాకిలిదగ్గిర రెండు నిమిషాలపాటు నిలబడి తిరిగి పొమ్మనండి. ఆ నాడు నాలో వారికి కన్పించిన అమృతానికీ, ఈ నాటి విషానికీ భేదమేమిటి? నాకు తెలీకుండానే నాలో ఇంతమార్పా? నేను బత్కిచెడ్డదాన్ని; ఉంపుడుకత్తె నవటంచేతనేగా నాకింతమాత్రం సానుభూతికూడా లేకపోయింది? గతిలేని నన్ను జేరదీశారు—నా జీవితంలో ఏ లోపమూ కన్పించనీ[illegible]ది నాతుదికోరిక. వారినిచూచాక శాంతితో మృత్యుదేవతను నాకు నేనై ఆహ్వానించుకొంటాను. ప్రయత్ని

